# జిమ్నాస్ట్

వారాల ఆనంద్

సువిశాలంగా పరచుకున్న మైదానం మధ్యలో సందర్భంగా నిర్మించిన కాలెజి భవనం దాని ముందే అందమయిన ఫౌంటేన్. కాలేజీ మైదానంలో ఓ పక్క పెవిలియన్ భవనముంటే మరో వైపు గుబురు గుబురుగా పెంచిన యూకలిప్టస్ చెట్లు. అద్భుతమయిన కాలేజీ వాతావరణం వీటన్నిరటి నించి దూరంగా కాలేజీ కౌంపౌండ్ గోడపై ఏకాంతంగా కూర్చుని చూస్తూ వుంటే అస్పష్టమయిన భావతరంగాలు ముప్పిరి కొంటున్నాయి.

దూరంగా మైదానంలో క్రికెట్ షో మాచ్ జరుగుతోంది. అక్కడంతా కోలాహలం. ఫోర్... సిక్స్... క్యాచ్... అంటూ ప్రేక్షకుల నినాదాలు. అయినా అవేవీ తన దృష్టి ఆకర్షించలేక పోతున్నాయి. ఉదయం కాలేజీకి రాగానే అందుకున్న రెండుత్తరాలు తన మనస్సుని కల్లోలం చేశాయి. సర్వశక్తులా జేజారిపోయాయి. ఆ ఉత్తరాలు మోసుకొచ్చిన అంశాలు తనని రెండుగా చీల్చి ఒకదానికొకటి అంటుకొని స్థితిలోకి జారవిడిచాయి. కూలిపోతున్న సమస్త మానసిక శారీరక స్థితుల్ని కూడగట్టుకుంటూ మెల్లిగా ఈ ప్రహరీ గోడను అసరగా చేసుకున్నాను. ఉబికి ఉబికి వస్తున్న కన్నీటి చార్లలో గత కళ్ళముందు కదలాడసాగింది.

డిగ్రీ చదువుకోసం ఈ కాలేజీలో అడుగు పెట్టిననాడు తనలో ఏన్ని ఆశలు, ఎన్ని కలలు. ఈ అందమయిన భవనంలో, సువిశాలమయిన మైదానంలో ఎన్ని నేర్చుకుందామని, ఎంత గొప్ప క్రీడాకారుణ్ణి అవుతామని తలచాడు. కాని ఆ కలలన్నీ కల్లలుగానే మిగిలిపోయాయి. ఇక్కడ సీరియస్‌గా నేర్చుకునేందుకు ఏమిలేదని, నేర్చుకునే వారు నేర్పేవారు కూడా ఒకే రకమయిన స్థితిలో ఉంటారనే విషయం తెలిసిపోయింది. ఆటల విషయంలో కూడా అంతే స్థాయి నాన్ సీరియస్ నెస్ కనిపించి తను హతాశుడయ్యాడు. ఇక్కడ ఏది సీరియస్ కాదు. అంతా ఫాన్సీ. ఇక్కడ టీవీల్లో క్రికెట్ చూడ్డం, స్కోరు గురించి మాట్లాడ్డం, ఆటగాళ్ళ బొమ్మలు కత్తిరిచుకుని రూముల్లో వెళాడుదీసుకోవడం ఫాషన్. కాని ఆటలు ఆడ్డం మాత్రం అనవసరంఆటల కవసరమయిన వసతులు అంతకంటే అనవసరం. ఈ పరిస్థితి తను కన్న కలల న్నింటిని సమూలంగా పెకిలించి వేశాయి ఎక్కడో దూరంగా మండల కేంద్రంలో ఇంటర్ పూర్తిచేసి డిగ్రీ కోసం పట్టణానికి వచ్చిన తనకు ఆటల్లో నిష్ణాతుడు కావాలని క్రమంగా ఎదిగి జాతీయ స్థాయికి చేరాలని కన్న ఆశలన్నీ ఇక్కడి పరిస్థితికి అడుగింటిపోయాయి.

నిజానికి తను ఇంటర్ చదువుతున్న రోజుల్లో మొదటి సంవత్సరం ఆట పాటలతో, సరదా తిరుగుళ్ళతో జరిగిపోయింది. హైస్కూలులోని స్థితి దాదావు కొనసాగింది. సంవత్సరం చివర్లో ఎవరో అన్నారు. కాలేజీకి కొత్తగా ఫిజికల్ డైరక్టర్ వచ్చాడని, అంతరాష్ట్ర స్థాయిలో ఆటగాడని చెప్పకున్నారు. మంచి కోచ్ అని కూడా అన్నారెవరో. సంవత్సరం చివరికాలం కనుక పరీక్ష హాల్లో వాచర్‌గా మాత్రం సార్‌ని చూడగలిగాను.

ఇంటర్ రెండవ సంవత్సరం ప్రారంభం నించీ విద్యార్థుల్ని పట్టించుకోవడం మొదలు పెట్టాడు. పి.డి. సార్. అంతవరకు కేవలం కాలేజీ డేకి మాత్రమే జరిగే ఆటలు ప్రతిరోజు కాలేజీ ఆవరణలో జరగడం మొదలెట్టాయి. కాలేజీ గ్రౌండ్‌లో కలకలం మొదలైంది.

ఓరోజు సాయంత్రం నేనూ మరో ఇద్దరు మిత్రులం గ్రౌండ్‌లో పల్టీలు కొడుతూ ఎగురుతు వుంటే దూరం నించి మధుసార్ విజిల్ వేశాడు. అప్పటి వరకు పగలపడినవ్వుతూ ఎగురుతున్న మేం నవ్వాపి అటువైపు చూశాం. 'రమ్మని సైగా చేశారు' సార్ తిడతామోరా... మాలో ఒకరు

''ఏం తప్పచేశామని తిడతాడు. అడుగుదాం పదా'అన్నాడు మాలో కొంత రఫ్‌గా ఉండే రఘు.

'అరేయ్ అంత తొందరెందుకు సార్ ఇటువస్తున్నాడు'అన్నాను.

ఏమయ్యా ఏం పేర్లు మీవి. అంటూ మధుసార్ మా వద్దకు చేరుకున్నాడు. అందరినీ నిశతంగా పరిశీలించి సాగాడు. పేర్లు చెప్పాం వరసగా.

'చూడండి మీ బాడీల్లో ఈజ్ వుంది. మెలికలుతిరిగే ఆక్షన్ వుంది. జిమ్నాస్టిక్స్ నేర్పుతాను నేర్చుకొంటారా'

'నేర్పితే తప్పకుండా నేర్చుకుంటాం సార్' అన్నాను.

సరే జమ్నాస్టిక్స్ నా స్పెషల్ ఇంటరెస్టెడ్ సబ్జెక్టు. మీలాంటి వారి కోసము ఎదురు చూస్తున్నాను. రోజూ ఉదయాన్నే అయిదింటికి గ్రౌండ్‌కి రండి వామప్ అయి ప్రాక్టీస్ మొదలెడదాం. రేవుదయాన్నే రండి ఎదురు చూస్తాను అంటూ సార్ మరో వైపు వెళ్ళిపోయారు.

ఒరేయ్ పొద్దున్నే ఎవడు లేస్తాడురా. నేర్పేదేదో సాయంత్రం చెప్పొచ్చుగా రఘు అన్నాడు.

'ఇన్నీ రోజాలుగా ఎవరేం చెప్పకపోయినా ఏంలేదు కాని, సార్ ఉదయం చెబుతానంటే చూడు వీడన్నీ కండీషన్లు పెడుతున్నాడు.'అన్నాను.

సరేలె ఉదయమే వద్దాం. వాదాలెందుకు రమేశ్ అన్నాడు మధ్యేవాదిగా.

ముగ్గురం కాలేజీ దాటి నడుచుకుంటూ గాంధీ కాడికి చేరుకొన్నాం. తలో సింగల్ రాజస్థానీ టీ తాగి ఎవరి రూంవైపు వారు దారితీశాం.

నాలో ఉత్సాహం ఉరకలు వేయసాగింది. రూంకి చేరేసరికి చంద్రం ఎదో చదువు కుంటున్నాడు.

ఏ రాజా బాగా ఉత్సాహంగా ఉన్నావు ఏం కథ అంటూ పలకరించాడు.

ఏముందీ నీకెవుడు వుస్తకాలూ అధ్యాయనం అంటూ నీ లోకం నీదే కధా కాలేజీలో కొత్త ఫిజికల్ డైరక్టర్ వచ్చారు. నాకాయన రేపట్నించీ జిమ్నాస్టిక్స్ నేర్పుతా మన్నారు. అందుకే ఈ ఉత్సాహం సార్ ఏమన్నారో తెలుసా .నా బాడీలో ఈజ్ ఉందిట మంచి జమ్నాస్ట్ కావచ్చన్నాడు.

అట్లానా కొంత ఉదాసీనంగా అన్నాడు చంద్రం 'అదేమీటి నేనంత ఉత్సాహంగా చెబుతుంటే లైట్‌గా మాట్లాడతావు

అది కాదు. కోపం తెచ్చుకొకు రాజా. ఈ సమాజంలో మనం చూడాల్సిన అంశాలు, అధ్యయనం చేయాల్సిన నిజాలు అనేకం ఉన్నాయి. మరి నువ్వేమో జిమ్నాస్టిక్స్ అంటూ మాట్లాడితే అలా నిరాసక్తంగా అన్నానే తప్ప వేరుకాదు సంజాయిషీగా అన్నాడు చంద్రం.

అంటే ఆటలు అన్నీ వేస్ట్ అంటవా?

అట్లా అన్లేదే. మన ఆరోగ్య రక్షణకి, శారీరక ధారుడ్యానికి ఆటలు శారీరక వ్యాయామం ఖచ్చితంగా అవసరమే కాని దాని కంటే ముందు వ్యవస్థలో జరుగుతున్న అనేక విషయాల్ని గురించి కూడా తెలుసుకోవాలి. మొత్తం సామాజిక అనారోగ్యాన్ని గురించి పరిశీలించాలి అంటున్నాను.

ఏమో చంద్రం నీతో ఏదో మాట్లాడితే మరేతో అంటావు నీ మాటలు నాకేం అర్థం కావు. ప్రస్తుతం నాకర్థమయింది. ఒకటే రేవుదయమే అయిదింటికి



లేచి గ్రౌండ్‌కి వెళ్ళాలి. తిని త్వరగా పడుకుందాం. ఉదయాన్నే లేవు ప్లీజ్... అన్నాన్నేను.

మర్నాడుదయం నేను మధుసార్ మినహా గ్రౌండ్ కివరూ రాలేదు.

వాళ్ళిద్దరేరీ సారడిగాడు.

ఏమోసార్ వస్తామన్నారు మరి రాలేదెందుకో

సరేలే ఏదయినా మనసుంటేనే వస్తుంది. వాళ్ళ కిష్టమయితేనే సరే లేకుంటే మాత్రం రమ్మని బలవంత పెట్టకు రా మనం వామప్ అవుదాం అంటూ గ్రౌండ్ చుట్టూరా ఓ రౌండ్ పరుగెత్తి బాడీని వామప్ చేశాడు సార్.

చూడు రాజా జిమ్నాస్టిక్స్ అంటే ఏమీ లేదు. మెదడుకూ కండరాలకూ సమన్వయం కుదర్చాలి. మన బాడీ మన ఆలోచనలకు అనువుగా కదలాలి, తిరగాలి. అందులో మనం ప్రావీణ్యం వేగం సాధిస్తే మంచి జిమ్నాస్ట్ అయినట్టే. మన దేశంలో జిమ్నాస్టిక్స్‌కి ఇపుడిపుడే పేరు లభిస్తోంది. నువ్వు శ్రద్ధగా ప్రాక్టీసు చేస్తే మంచి భవిష్యత్ ఉంటుంది. ఇక్కడ మన కాలేజీలో ఉన్న వసతుల మేరకు నేను నేర్పిస్తాను. మొదట నేను వేసిన స్టెప్ చూడు తర్వాత నువ్వు చేయడం ప్రాక్టీసు చేయి. అంటూ చాపిన రెండు అరచేతుల మీద శరీరాన్ని ఉల్టాగా నిలిపి మళ్లీ కాళ్ళపైకి మళ్ళీ అరచేతులపైకి గుండ్రంగా తిప్పాడు. ఇది కార్ట్‌వీల్ అన్నాడు మధుసార్.

మొదట అరచేతులపైన ఉల్టాగా నిలబడడం కష్టమయింది. బ్యాలెన్స్ తప్పి క్రింద పడబోగా కాళ్ళుపట్టుకుని నిలిపాడు సార్.

నా కాళ్ళు పట్టుకోకండి సార్ అంటూ అరిచాన్నేను. ఏమయ్యా ఇది గేము. ఇక్కడ ఉంది గురుశిష్యులు మాత్రమే పెద్ద చిన్న అంటూ ఏమి లేదు. కొంచెం ఏకగ్రతతో చేయి అన్నాడు.

ఆరోజు మెల్లగా కార్ట్‌వీల్ చేయడం వచ్చింది.

అలా మెల్లమెల్లగా హాండ్ స్ప్రింగ్, హెడ్‌స్ప్రింగ్, ఫ్రంట్ సమ్మర్ సల్టో, బ్యాక్ ఫ్లిఫ్, బ్యాక్ సాల్టో, పైప్‌సమ్మర్ సాల్టో మొదలయిన వన్నీ మధుసార్ దగ్గరుండి నేర్పాడు. అలా నేర్చుకున్నాను. రోజూ తనకు వేరే వ్యాపకం లేదు. ఉదయం సాయంత్రం గ్రౌండ్ లోనే.

బ్యాక్ సాల్టో ఇట్లా అయితే ఫ్రంట్ సాల్టో ఇలా.. అప్‌స్టార్, పారలల్ బార్ ఇలా అయితే హారిజంటల్ బార్ ఇలా అనుకుంటూ ఆ సంవత్సరమంతా జిమ్నాస్టిక్స్ తపనలోనే గడిచిపోయింది.

ఓసారి స్టెప్ వేసేటప్పుడు బ్యాలెన్స్ అవుటయి పడిపోబోతే మధుసార్ ఆపి పాదం దెబ్బని తన ముఖంపైన భరించాడు. వెంటనే ముఖం బూరె లాగా బుసబుస పొంగింది. గాయమయిన ముఖాన్ని తడుముకుంటూ ఇవన్నీ మాములే. యుద్ధంలో సైనికుడికి గాయాలూ, మరణాలు ఎంత మామూలో ఇవీ అంతే, టేకిట్ ఈజీ అంటూ నవ్వే ఊరడించాడు. ఇలాంటివాటి వల్ల ఏకాగ్రత దెబ్బతినకూడదు బీ సీరియస్ అన్నాడు మధుసార్.

అలా మధుసార్ నేతృత్వంలో నేను జిమ్నాస్టిక్స్ నేర్చుకుంటూ వుంటే రూంలో చంద్రం కనిపించడమో తగ్గించేశాడు. ఎపుడో రావడం, రెడీగా వుంటే కొంత తిన్నడం లేదా అలా నిద్రకుపక్రమించడం, మళ్లీ తెల్లారగట్ల లేచి పోవడం ఎటు వెళ్తున్నాడో ఎపుడొస్తాడో తెలిసేది కాదు.

ఓ రోజు ప్రాక్టీసు ముగించుకుని రూంకు చేరిన తనకు ఎదో పుస్తకం చదువుతూ చంద్రం కనిపించాడు.

'ఎట్లాఉంది ప్రాక్టీస్' అంటూ పలకరించాడు.

నా ప్రాక్టీసు దేముంది కాని నువ్వేంది రూంలో ఉంటనేలేవు ఎటు పోతున్నావు ఏడ తిరుగుతున్నావు? ఎదురు ప్రశ్న వేశాను.

ఏముంది మామూలే అన్నాడు చంద్రం.

ఏమో బాబు నేనయితే జిమ్నాస్టిక్స్ సీరియస్‌గా నేర్చుకుంటున్నాను. ఇక్కడ వసతుల్లేక నిలిచిపోయింది. "డిగ్రీకి కరీంనగర్ వెళ్తానా అక్కడ రాటుతేలి యూనివర్సిటీ ఇంటర్ యూనివర్శిటీ ఆ తర్వాత నేషనల్స్ పోటీల్లో గెలువు సాధించాలన్నదే ధ్యేయం."

'చూడు రాజూ నీ ఇంటరెస్ట్ నువ్వు కష్టపడే విధానమూ చాలా ముచ్చటేస్తుంది. కానీ భవిష్యత్ గురించి నువ్వు కంటున్న కలలే కొంత అవాస్తవికంగా వున్నాయేమోననిపిస్తుంది. సారీ ఇట్లా అంటున్నందుకు బాధ పడద్దు. నా కట్లా అనిపిస్తుంది మరి.'

'ఏం నేను విజయం సాధించలేననా' పౌరుషంగా అన్నాను. నో నో నా ఉద్దేశం అది కాదు. నీలో శక్తి లేదని నీ ఏకాగ్రత పైన నమ్మకం లేకా కాదు, ఇప్పుడున్న వ్యవస్థను అర్థం చేసుకుంటున్న వాడిగా నా కట్లా అనిపించింది. నువ్వెన్నుకున్న దారి స్వచ్ఛమయింది. నీ ప్రయత్నంలో సిన్సియారిటీ వుంది. కాని పరిస్థితులు అందుకు భిన్నంగా వున్నాయి. ఈ వ్యవస్థలో పాలకులకు ఏది అవసరమో ప్రజలు ఎందులోనైతే మైమరచి వుంటారో అవే వుంటాయిక్కడ. ఇక్కడ ప్రజలు ఆలోచించకూడదు. వారికి ఆలోచించే అవకాశమే చిక్కకూడదు. అందుకే కేబుల్ ఛానళ్ళపై ఛానళ్ళు పట్టనటింట్లోకి దిగుమతి చేస్తున్నారు. అందులో నీ కళలు ఏ మూలకి అన్నాడు చంద్రం.

'అయితే మన దేశంలో నిర్వహించిన ఆసియాడ్స్, సార్క్ గేమ్స్‌ల మాటేమిటి'

"అవన్నీ కొంతమంది వ్యక్తిగత ప్రతిష్ట కోసం ఓ వ్యాపకం కోసం అంతే. అట్టడుగు వర్గాల మంచి ఆటగాళ్ళు కావాలని వారిని పైకి తేవాలని ఎవరికీ వుండదు. పైకొచ్చే వీలూ వుండదు. అధికార్ల తొత్తులకి, రాజకీయ నాయకులకు సలాంలు కొట్టే వారికి మాత్రమే అవకాశాలుంటాయిక్కడ. నీలా కేవలం ఆటలను నమ్మినవాడి సంగతి అంతే మరి. నీవన్నీ అర్థం చేసుకోవడానికి కొంత అధ్యయనం అవసరమంటాను."



**ఎందుకు వచ్చినట్టు?**

'చైనా గేట్' సినిమాలో నటిస్తూ అనేక దుమారాలు లేపింది మమతా కులకర్ణి. దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి తనను పడగ్గదిలోకి రమ్మన్నాడని ప్రకటనలిచ్చింది. ఆ తర్వాత ఏమైందో కాని సినిమాలోకి మళ్లీ మమతను తీసుకున్నాడట. మమత కూడా తాము రాజీకొచ్చినట్టు స్టేట్‌మెంట్లిచ్చింది. అయినా మమతా కులకర్ణితో నేను అసభ్యంగా ప్రవర్తించినట్టయితే ఆమె మళ్లీ నా సినిమాలోకి ఎందుకు వచ్చినట్టు అని అడుగుతున్నాడు. ఆమెకు నేను సినిమాలో నుంచి తీసేస్తానన్న భయంతో అలా చేసిందంటున్నాడు.

ఏమో బాబు నువ్వు చెప్పేది అర్థమయినట్టే వుంటుంది కానీ, అవన్నీ మరీ చేదు మందుల్లా వుండి మింగుడు పడవు అంటూ వంట పనికి ఉపక్రమించాను.

అలా గ్రౌండ్ ప్రాక్టీస్ కాలేజీ చదువులు సాగసాగి చదువు ముగిసే వేళకి. ఇక్కడ నాకు వీలయినంత మేర నేర్పించాను. డిగ్రీకి వెళ్తావుగా అక్కడ జిల్లా స్థాయి స్పోర్ట్స్ క్లబ్స్‌లో. వాల్టన్ హార్స్, స్ప్రూప్ వార్డ్, హ్యాండ్ స్ప్రింగ్‌లాంటి ఇంకా అనేకమయిన సామగ్రి వుంటుంది. ప్రత్యేకించి కోచ్‌లు వుంటారు. బాగా ప్రాక్టీస్ చేసి నీలో వున్న సీరియస్ నెస్‌కి తగ్గ ఎదుగుదలను విజయాల్ని సాధించు అంటూ జిమ్నాస్టిక్స్‌కు చెందిన ఓ బుక్ ప్రజెంట్ చేసి ఆశీర్వదించాడు మధుసార్.

తానిక పరీక్షలకు ప్రిపేర్ అవడం ప్రారంభించాడు. కాని చంద్రం రూంలో వుండడమే పూర్తిగా మానేశాడు. పరీక్ష ఫీజు కూడా కట్టలేదని తెలిసి ఆశ్చర్యపోయాడు.

పరీక్షలు పూర్తయి రిజల్ట్స్ రావడంతో మధుసార్ నింపిన ఉత్సాహం తోడుగా ఇక్కడ డిగ్రీలో చేరాను.

ఎన్నో ఆశల్తో ఇక్కడ చేరితే తన స్థితి ఒడ్డున పడ్డ చేపలా అయిపోయింది.

డిగ్రీలో చేరిన్నాటి నుండి పి.డి. సార్ కోసం గేమ్స్ రూంకు వెళ్ళిన ప్రతిసారి తాళం కప్పే ఎదురొచ్చింది. చివరికి ఓ వారం రోజులు ప్రయత్న ఫలితంగా టీవీలో క్రికెట్ మాచ్ చూస్తున్న ఆయన్ని కలుసుకుని తన అభిలాషను వ్యక్తం చేశారు.

ఓహో నువ్వు మధు శిష్యుడివా. గుడ్ వెరీ గుడ్. సాల్టో పారలలో బార్ వచ్చన్న మాట. వాల్టింగ్ హార్స్ లాంటివి కాలేజీకి కొందామని మూడు ఏళ్ళ నుంచి ట్రై చేస్తూనే వున్నాం. కాని వీలుపుతలేదు. గవర్నమెంట్ నుండి బడ్జెట్ కోత, మీరు కట్టే గేమ్స్ ఫీజుల్లు కాలేజీ డేకి ఫంక్షన్స్‌కి, యూనివర్శిటీ గేమ్స్‌కి సరి పోవడం లేదు. ప్రతి ఏటా క్రికెట్ కిట్స్ కొనడం తప్పదాయె. ఈసారి చూద్దాం. అరె సచిన్ అవుట్. గేమ్‌లో చార్మ్‌పోయింది."

సార్....

ఇంకేంది చెప్పిన కదా చూద్దాం ఎట్లయినా కొందాం. నువ్వు ఫస్టియర్ కదా. ప్రిన్సిపాల్‌ని కూడా ఒకసారి కలువు. బడ్జెట్ ఇచ్చేది ఆయనే కదా... అంటూ సిగరెట్ ముట్టించి అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

తనకేమీ అర్థం కాలేదు. ఒక్కసారిగా నిస్సత్తువ ఆవరించింది. వెంటనే మధుసార్‌కి ఉత్తరం రాస్తే జిల్లా కేంద్రంలో వుండే స్పోర్ట్స్ కౌన్సిల్ గురించి రాశాడు. వెళ్ళి అక్కడ ట్రై చేయమని మర్నాడే స్పోర్ట్స్ కౌన్సిల్‌కి వెళ్ళాడు తను. జిమ్నాస్టిక్స్‌కు ఇంకా కోచ్ రాలేదు. పోస్ట్ ఖాళీగా వుంది. ఈ ఏడయినా మెటీరియల్‌తో సహా కోచ్ రావచ్చునని అక్కడ ఆఫీసర్ వివరించాడు.

గేమ్స్ ఇంటరెస్ట్ వున్నవాడివి గదా వస్తూ వుండు. క్రికెట్‌తో సహా ఇంకేదయినా ఆడొచ్చు అని సూచించాడాయన. అక్కడా నిరాశ ఎదురు కావడంతో ఇక తను జిమ్నాస్ట్ కావడ మన్నది కలేనా అన్న నిరాశా నిస్పృహలు చుట్టుముట్టాయి. తన భవిష్యత్తును ఎట్లా మార్చుకోవాలన్న తీవ్ర వ్యధ ముప్పిరిగొంది. టీవీల కవరేజీ కోసం, క్రికెట్ సిరీస్‌ల కోసం, అంతర్జాతీయ షోల కోసం పెద్ద ఎత్తున ఖర్చుల్ని పెట్టే మన దేశంలో క్రీడాకారుల వసతులు వారి

కివ్వాల్సిన ప్రోత్సాహకాల విషయంలో ఎందుకింత ఉదాసీనత ప్రదర్శిస్తారో అంతుబట్టని పరిస్థితి.

కలల్లోగా నడిచినట్టు కదుల్తూ రూంకి నడుస్తూ వుంటే రోడ్డుప్రక్క షాపు ముందు గుంపుగా జనం వుండడం గమనించి దగ్గరికెళ్ళి చూస్తే షోరూం టీవీలో ఇండియా–పాకిస్తాన్‌ల మధ్య నడుస్తున్న క్రికెట్ వన్ డే ప్రసార మవుతుంది. తన కెందుకో బిగ్గరగా నవ్వాలనిపించింది. అంతలోనే కంట్రోల్ చేసుకుని కొంచెం ముందున్న మదీనా కేసు దారి తీశాను.

లోపలికి వెళ్ళి. బేరర్‌కి టీ తెమ్మని చెప్పాడు.

'ఏక్ చాయ్ లావ్... అన్నాడతను. బిగ్గరగా మరొకరెవరో తేవాలన్నట్టుగా కాని మరుక్షణమే లోపలికి వెళ్ళి తనే టీ తెచ్చి నాముందు పెట్టాడు. నాకు మళ్ళీ నవ్వొచ్చింది.

పక్క టేబుల్ మీద నలుగురు మిత్రులు తీవ్ర స్వరంతో చర్చించుకుంటున్నారు. సచిన్ టెండూల్కర్ గొప్పవాడా లారా గొప్పవాడా అని.

గబ గబ టీ తాగేసి ఉక్కబోస్తున్నట్టుగా ఆ వాతావరణాన్ని వదిలేసి పరుగెత్తినట్టుగా వెళ్ళి రూంలో పడ్డాను. ఒక్కసారిగా ప్రపంచంలోని నిస్సత్తువంతా నాపైనే కూలినట్టు బెడ్‌పై పడిపోయాను. నిద్రా మెలకువా కాని ఓ సందిగ్ధ స్థితిలో తన జిమ్నాస్టిక్స్ కలలు... ఎంతోసేపటికిగాని నిద్రలోకి వెళ్ళలేకపోయాను.

నా పరిస్థితి, ఇక్కడి స్థితిగతులు ఎప్పటికప్పుడు మధుసార్‌కు రాస్తూనే వునన్నాను. ఆయన్నుంచి ఊరడింపులతో, ప్రోత్సాహాలతో ఎప్పటికప్పుడు నన్ను నిలబెట్టే ప్రయత్నంలో జవాబులు వస్తూండేవి.

అప్పటికీ డిగ్రీలో చేరి మూడు నెలలు గడిచిపోయాయి.

కాలేజీలో గేమ్స్ రూంకు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసుకూ మధ్య చక్కర్లు కొట్టడం సాగుతూనే వుంది.

ఇంతలో స్పోర్ట్స్ అథారిటీలో జిమ్నాస్టిక్స్ కోచ్ పోస్టు ఇప్పట్లో భర్తీ కాదని తేలిపోయింది.

అదే రీతిలో విద్యార్థుల డిమాండ్ మేరకు కాలేజీలో ఫూల్ మాట్లు క్రికెట్ కిట్స్ కొనడంతో బడ్జెట్ అయిపోయిందని పి.డి. సార్ చేతులెత్తేశారు.

దాంతో ఇక తను నిలువరించలేకపోయి ఇక్కడ వుండలేనని ఇంటికి తిరిగి పోతానని దుఃఖంతో పి.డి. సార్‌కు, ఇంట్లో బావుకు ఉత్తరాలు రాసేశాడు.

తన నిర్ణయానికి వారిచ్చే బదులు తర్వాత ఖచ్చితమయిన చర్చ కుపక్రమించాలని తన ప్రయాస.

ఈ రోజుదయమే మధుసార్‌నుంచి, బావునుంచి ఉత్తరాలొచ్చాయి.

ఆ ఉత్తరాలు మోసుకొచ్చిన విషయాలే తనని నిలువరించలేని స్థితికి దారితీశాయి.

క్రికెట్ షో మాచ్ కోసం క్లాసులు రద్దయి కాలేజీ ఆవరణంతా గోల గోలగా సందడిగా వుంది. అంతా ఉత్సాహంగా గ్రౌండ్‌కేసి పరుగులు తీస్తూ వుంటే వేదన నిండిన హృదయంతో వచ్చి ఈ ప్రహారీని ఆక్రమించాను. మొత్తంగా జవసత్వాలు ఉడిగిపోయినట్టున్న స్థితిలో కళ్ళు ఏకధారగా వర్షిస్తూనే వున్నాయి. ఆ రెండుత్తరాలు తనను కిందా మీదా పడేశాయి. ముఖ్యంగా బావు ఏడవ తరగతి చదువుతున్న చెల్లితో రాయించిన ఉత్తరమయితే... తన



## ఇన్‌సెక్యూరిటీ

సన్నీడియోల్ కోసం అక్షయ్ కుమార్‌ను విడిచేసిందన్న రవీనా టాండన్ పద్ధతిని మాత్రం రవీనా నేస్తులు సమర్థిస్తున్నారు. అక్షయ్ కుమార్ ఆమె జీవితంలోకి వచ్చిన దగ్గరనుంచి ఆమెకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు పోయాయి. అతను మిగతా ఆడాళ్ళతో తిరిగినప్పుడు ఎవరూ ఏం మాట్లాడలేదు. ఇప్పుడు రవీనా ఆ పని చేస్తే అందరూ ఆమెను ఆడిపోసుకోవడం ఎందుకు అంటున్నారు. అదంతా ఒక ఎత్తైతే ఈమధ్య నేను సక్సెస్‌ఫుల్ కావడం వల్ల అక్షయ్ ఇన్‌సెక్యూరిటీలో పడ్డాడు. అదే మా మధ్య దూరం పెంచింది అంటోంది రవీనా.

మౌన రోదనకి అంతే లేకుండా పోతోంది.

మరోసారి ధైర్యం కూడదీసుకుని ఉత్తరాల్ని బయటకు తీశాను.

మొదటి ఉత్తర మధుసార్‌ది

డియర్ రాజు

క్షేమం, నీ ఉత్తరం చేరింది. విషయం తెలిసి కొంత కంగారుపడ్డాను. అక్కడ వసతుల్లేవని చదువు వదిలేసి వస్తానన్న నీ నిర్ణయం సమంజసం కాదు. భవిష్యత్‌పై ఆశతో బాగా చదువు. లేదూ క్రీడాకారుడివే అవుతావంటే వసతులున్న చోటుకి వెతుక్కోవాలి కదా. డిగ్రీ వదిలేసి ఫిజిక్ ఎడ్యుకేషన్‌లో చేరు. అక్కడ కొంత మెరుగ్గానే వుంటుంది. అక్కడ నువ్వు మంచి క్రీడాకారుడివి కావచ్చు లేదా భవిష్యత్‌లో మంచి క్రీడాకారుల్ని తయారుచేసే మంచి టీచరువూ కావచ్చు. అందుకే ఇంటికి తిరిగివచ్చే ఆలోచన మానేసి హైదరాబాద్‌వెళ్ళి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో చేరేందుకు కృషి చేయి.

బాగా ఆలోచించి నిర్ణయించుకో...

మిగతా విషయాలు కలిసినప్పుడు మాట్లాడుకుందాం.

ఇక వుంటాను.

నీ
మధుసార్.

మరో ఉత్తరాన్ని వణుకుతున్న చేతుల్తో తెరిచాను.

ప్రియమయిన రాజాకు

బావు దీవించి వ్రాయుట ఏమనగా నువ్వు రాసిన లెటర్ ముట్టింది. చదువు వదిలేసి వస్తానని రాశాను. ఎందుకో వివరం తెలుపలేదు.

కాని రాజు... ఇక్కడ పల్లె బాగాలేదు. అంతా ఫిల్లం కల్లం గున్నది. వెనుకటి ఊరు గాదు. ఎప్పుడు పొద్దుగూకుతుందో ఎప్పుడు తెల్లార్తుందో తెలుస్తలేదు. తెల్లారించే ఏమయితదో తెలుస్తలేదు. అంతా చిటపటగా వుంది. నీ దోస్తు చంద్రం వుంటే చూడు గదే నీతోనే చదువుతూ నీ రికానాలో వుండేవాడు సూడు. ఆ పిల్లగాడు మొన్న కామారెడ్డిల ఎన్‌కౌంటరైండు గా విషయం పేపర్ల సూత్తెనే తెలిసింది. గప్పటినుండి పల్లెలో ఎవరి పాణం నిమ్మలంగ లేదు. అంతా భయం భయంగుంది. అందుకే నువ్వు ఇటుకేసి రావద్దు. అక్కన్నే వుండి సదువు. ఇటాటు తిరుగకు, నేనే అటొచ్చి ఖర్చులకు పైసలు తెస్త. గాని ఇటొచ్చేవు... రాకు మరి.

నీ అమ్మా, చెల్లి మంచిగనే వున్నారు.

నీ
బావు.

అంతవరకు తడిబారిని కళ్ళు ఒక్కసారిగా భళ్ళుమన్నాయి. ఏకధారగా కారుస్తున్న కన్నీళ్ళలోంచి చంద్రం చంద్రం అంటూ బిగ్గరగా అరవాలనిపించింది. కానీ నోరు పెగలందే... అణువణువూ దుఃఖంతో నిండిన తన చెవుల్లో చంద్రం మాటలు గింగురు మంటూ వున్నాయి... "రాజూ... ఇక్కడ పాలకులకు ఏవి అవసరమో అవే వుంటాయి" చంద్రం, చంద్రం అనుకుంటూ ఎంతసేపలా వుండిపోయానో తెలీదు.

**